UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నెం.:0866-2973763

Shaik Sabjee 9440016343

P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం

తేది: 09.07.2020

# ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల, ఉద్యోగుల సౌకర్యాలు కొనసాగించాలి

## - ముఖ్యమంత్రికి యుటియఫ్ లేఖ

పేద ప్రజల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశ పెట్టాము. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఒకవైపు ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారు. మరోవైపు షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలకు చెందిన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు తొలగిస్తూ ఉత్తర్వులు వస్తున్నాయని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఒక ప్రకటనలో విమర్శించారు.

గిరిజన ప్రాంతాలలోని ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలనే జిఓ నం.3పై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేసి గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసినా, గిరిజన ప్రాంతాల్లో ఆందోళనలు జరిగినా ఇప్పటికీ ప్రభుత్వంవైపు నుండి ఎలాంటి చర్యలు లేవన్నారు.

జిఓ నం. 342 ద్వారా ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలకు చెందిన మొదటితరం ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదుపరి ప్రమోషన్ల కోసం అవసరమైన విద్యార్హతలు సాధించేందుకు డెప్యుటేషన్‌పై పంపే సౌకర్యం 1977 నుండి ఉంది. కాని ఇటీవల విద్యాశాఖనుండి తదుపరి చదువులకు జీత నష్టపు సెలవు మీద మాత్రమే అనుమతి ఇస్తామని ఇచ్చిన ఉత్తర్వుల వలన మూడు దశాబ్దాలుగా ఉన్న సౌకర్యం కోల్పోతారని అన్నారు. ఈ ఉత్తర్వుల వల్ల నిరుపేద కుటుంబాల నుండి వచ్చే మొదటి తరం ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ కెరీర్‌లో ఏలాంటి ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్ళేందుకు అవకాశాలు లేకుండా పోతున్నాయని అన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలకు తీవ్రంగా నష్టపరుస్తున్న పై రెండు సమస్యలపై ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని జిఓ నం.3పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయుటకు, జిఓ నం.342 అమలు చేయుటకు తగు ఆదేశాలు ఇవ్వాలని యుటియఫ్ నాయకులు తమ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# జులై 13,15 తేదీల్లో పిఓ, డిఇఓ కార్యాలయాల ఎదుట నిరసనలు - యుటియఫ్

గిరిజనులకు న్యాయం జరిగేలా జిఓ నం.3పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రమోషన్ పోస్టుకు తగిన అర్హతలు పొందేందుకు డెప్యుటేషన్ పై పంపేలా జిఓ 342 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13వ తేదీన ఐటిడిఏ ప్రాజెక్ట్ కార్యాలయాల ఎదుట, 15వ తేదీన అన్ని జిల్లాల డిఇఓ కార్యాలయాల ఎదుట నిరసనలు నిర్వహిస్తున్నట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి